2. మొరను జెచ్చెర నాలకించుచు - మోము నా దెసc జూపవే = యురు పదంబుల సేవc జేసెద - నుద్ధరించుము కూర్మితో ॥శరణు॥

3. తామస క్రియలందు వాంఛలు- తాకకుండగc జేయవే = క్షేమమైన సువార్త బోధల - సిద్ధపడి - విననీయవే ॥శరణు॥

4. శ్రమలు చాల కల్గి యున్నను - సైcప నేర్పుము సత్కృపన్ = గమిలి పోయెడి మాయ లోకపు - గాంతి నీరస మంచు నీ ॥శరణు॥

-మిక్కిలి సమూయేలు

## 422 మంచికాపరి

రా - కమాసు (చాయ :కొనియాడcదరమె) తా-ఆది

యెహోవ నా కాపరి - యిcకc గొదు వేమి ॥యెహోవా॥

1. పచ్చిక చోట్లలోc - బండc జేయును నన్ను = స్వచ్ఛజలముల కడకుc - జక్క గా నడిపించు ॥యెహోవా॥

2. ఆయన దయతో నా -యా యాసములc దీర్చి = న్యాయమార్గములందు - ననుc బట్టి నడిపించు ॥యెహోవా॥

3. గాఢాంధకార మా - ర్గమున నేc దిరిగినను = గాఢంపు గృపతోడc గరుణించు నన్నెపుడు ॥యెహోవా॥

4. నీవు తోడై యుండ - నిర్భయం బగు నాకుc = కావవచ్చును దుడ్డు - కఱ్ఱయును దండంబు ॥యెహోవా॥

5. నా శత్రువుల నడుమ - నాకు భోజన మొసcగి =యాశ తీరంగc ద- లంటె నూనెను బోసి ॥యెహోవా॥

6. నా గిన్నె నిండెను - నా బ్రతుకు దినములలో = బాగుగా నీదు కృ - పా దయలు వెంటాడు ॥యెహోవా॥

7. పరమానందముతోడc - బ్రభు సన్నిధానమునc = పరిశుద్ధాలయమందే నిరతంబు నివసింతు ॥యెహోవా॥

-మల్లెల సొలొమోను జార్జి



## 423 యేసు సర్వశక్తుడు

రా - జంఝూటి (చాయ :యేసునాధ కథాసుధారస) తా-చాపు

సర్వశక్తుcడ నిర్మలాత్ముcడ - సర్వజనసంరక్షకా - మా = సర్వపాపముc బరిహరింప నీ - సర్వమహిమను విడితివా ॥సర్వ॥

1. నిత్యనాశనమగ్నులగుమా - నిత్యశాపముc బాపి మరి - నీ = నిత్య జీవము మాకునీయను - మృత్యు బాధలు పడితివా ॥సర్వ॥

2. పాపమరణపు బంధకములనుc - దెంపి మము విడిపించుటకు - మా = పాపమును భరించి మాకై - యాపదల పాల్పడితివా ॥సర్వ॥

3. మెట్టుకీబలు దుష్టులనుచే - పట్టి జీవము నిచ్చితివి - కా = బట్టి యిcక నీ కట్టడలలో - దిట్టముగ బలపరుచుమీ ॥సర్వ॥

4. సత్యవిధులలో నడువనే న-శక్తుcడనో రక్షకా - నీ = భృత్యునికి శక్తి నిత్యమిడి నడి - పింపు నీ ఘనసేవలో ॥సర్వ॥

5. నీదు నామము మహిమపరుచను - నాదు జీవితకాలమున - బహు = సాధు నిగ ననుc జేసి సాయము - నాధుcడా నాకీయుమా ॥సర్వ॥

6. ప్రస్తుతము పరదేశినై - ప్రచురంబుcజేతు నీ స్తోత్రముల్ - పర = వస్తు ఘనరాజ్యంబుకొరకై - వాస్తవముగ నిరీక్షింతున్ ॥సర్వ॥

7. ముక్తినుంచి నీవు రాగా - శక్తితోc ప్రభు యేసువా - యా = సక్తితో నినుc గూడుకొని బహు - యుక్తస్తోత్రముల్ జేతుము ॥సర్వ॥

- చదలవాడ జోనా

## 424 యేసు మన యాశ్రయము

రా - సావేరి తా-కురుజంపె

శరణు శరణు యేసు దేవా - నన్ను c - గరుణింపవే నిత్య జీవా = పరమ దేవుని తనూ - భవుcడవై ధరణిలో - నర రూపమైతివి - నరులను రక్షింప ॥శరణు॥

1. దైవోగ్రమునకుc బాత్రుcడను - విమల - భావమునకే నసహ్యుcడను = గావరించిన పాప - కర్ముcడన్ కఠినుcడన్ - జానవలసిన యట్టి స్వామి ద్రోహు డ నయ్య ॥శరణు॥